# వస్త్రాలు పెట్టుకునే నీ బీరువాను కనిపెట్టియుండు (4:17-24)

"శ్రేష్ఠంగా వస్త్రాలు ధరించినవారు," "హీనంగా వస్త్రాలు ధరించినవారు" అంటూ, ప్రసిద్ధికెక్కినవారిని ప్రతి సంవత్సరం *People Weekly* (ప్రజల వారపత్రిక) ముద్రిస్తుంది.[1] ఫేషన్ను (fashion) ఎక్కువగా పట్టించుకునేవారు జాబితాలో ఎవరు "ఉన్నారు," ఎవరు "లేరు" అనేదాన్ని ఎక్కువగా చూస్తూ ఉంటారు.

నీ వస్త్ర ధారణను గూర్చి దేవుడు పట్టించుకుంటాడనే విషయం నీకు తెలియునా? ఆయన పట్టించుకుంటాడు. క్రొత్త పాంట్స్ వేసికొంటున్నావా లేక ప్రసిద్ధిగాంచిన షూ వేసికొంటున్నావా లేదా అనేదానితో ఆయనకు నిమిత్తం లేదు. మరో రకమైన వస్త్రధారణకొరకు ఆయన చూస్తాడు – మనలో ప్రతి ఒక్కరు వేసికొనే ఆత్మ సంబంధమైన వస్త్రధారణ విషయంలోనే ఆయన అక్కర కలిగియుంటాడు.

ఈ వస్త్రధారణను పౌలు వివరించాడు. క్రైస్తవులుగా మనం వేటిని తీసివేయాలి, వేటిని ధరించాలనేది అతడు వర్ణిస్తున్నాడు:

> కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధ(కార)మైన మనస్సుగలవారై, తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములో నుండి వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొను చున్నారు. వారు సిగ్గులేనివారైయుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మునుతామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి. అయితే మీరు యేసునుగూర్చి విని, ఆయనయందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయనయందు ఉపదేశింపబడినవారైనయెడల, మీరాలాగున క్రీస్తును నేర్చుకున్నవారుకారు. కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని, మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను (4:17-24).

ఇక్కడ ప్రాథమిక సత్యముంది: క్రైస్తవులు క్రీస్తునందు సంపూర్ణంగా నూతన జీవిత విధానంతో తమ్మును తాము చుట్టుకొనవలసి ఉంటుంది.

## పాత వస్త్రములు

1960లో జోసెఫ్ ఫ్లెచర్ *Situation Ethics* (నీతి శాస్త్ర స్థానం) అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఆ పుస్తకంలో – సంపూర్ణమైన సన్మార్గమేమీ లేదని అతడు అన్నాడు. రైటు అనేది ఎల్లప్పుడు రైటు కాదు, తప్పు అనేది ఎల్లప్పుడు తప్పు కాదని అతడు చెప్పాడు. నీతిశాస్త్రం పరిస్థితులమీద ఆధారపడియుంటుందని అతడన్నాడు. ఒక కార్యం ఒక రోజు రైటు కావచ్చు మరు దినం అది తప్పు కావచ్చు అని అతడు సూచించాడు.

ఆ పుస్తకం ప్రచురింపబడిన ముప్పై సంవత్సరాలలోపే, ఫ్లెచర్ యొక్క పరిస్థితులకు అనుకూలమైన నీతి శాస్త్రం సమాజాన్ని ఏల నారంభించింది. ఒక తరానికి ముందు, నీతిని గూర్చిన నమ్మకాలు సంపూర్ణమైన వాటిమీద ఆధారపడి ఉండేయి. పెండ్లి అయ్యేవరకు కన్యగా ఉండడం రైటు అనేదాన్ని కొద్దిమంది ప్రశ్నించారు; యథార్థమైన జీవితానికి యథార్థంగా దినం పని చేయాలి; పురుష సంయోగం, చెరుపబడిన జీవిత విధానం; లేక అబద్ధమాడడం, దొంగిలించడం, రతి రహస్యాలను చూడడం, వ్యభిచ రించడం తప్పని కొద్దిమంది అనసాగారు.

నేరుగా మన సమాజంలోని క్రైస్తవులకు వ్రాస్తున్నట్టు పౌలు మాటలు వినిపిస్తున్నాయి. అతడు యిలా అంటున్నాడు: “కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను” (4:17). “నేను యిలా నిర్బంధిస్తున్నాను – ఈ విషయంలో దేవుడు నన్ను బలపరచుతున్నాడు, మందిని అనుసరించి పోవద్దు” అని ఒక తర్జుమా అంది (TM).

“గుంపు లేక సమూహం” వెళ్లే మార్గంలో జీవించడం అంటే ఎలా ఉంటుంది? వేసే ప్రతి అడుగు నిత్య నాశనానికి సమీపంగా చేసే, మరణం వైపు నడిచిపోవడంగా పౌలు దాన్ని చిత్రించాడు.

మొదటి మెట్టు కాఠిన్యం. దైవికమైన జీవిత విధానాన్ని తిరస్కరించేవారైతే – “అంధ(కార)మైన మనస్సుగలవారై, తమహృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై, తన మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు” (4:18). హృదయాలు కఠినం అవ్వగలవు, శిలగా మారగలవు, లేక కరుడు కట్టుకొని పోగలవు. “కఠినం” అని ఉపయోగింపబడిన పదం – విరిగిన ఎముకను సరి చేస్తే తయారయ్యే కఠిన రూపానికి వర్తించబడింది. అలా కాయగా మారేది ఎముక కంటెను ఎక్కువ గట్టిగా రూపొందుతుంది. ఒక వ్యక్తి యొక్క హృదయంమీద పాపానికి అదే ప్రభావం క్రమేణా జరుగుతుంది.

నేను నవ యువకుడిగా ఉండే రోజుల్లో, మా ప్రక్క యింటి స్నేహితుడు తన తండ్రి యొక్క రతి రహస్యపు పుస్తకాన్ని యింటిలోనుండి దాటవేశాడు. అతడూ నేనూ దాగు చోటుకు వెళ్లి, ఆ పుస్తకంలోని ప్రతి పేజీని త్రిప్పి చూచాం. అది తప్పు అని మేము ఎరుగుదుము. మేము ఏమి చేస్తూ ఉన్నామో ప్రజలు తెలుసుకొనుట మాకు యిష్టం లేదు. ఆ దినాన నా హృదయం కఠినం కానారంభించింది. కొద్ది సంవత్సరాలలో నేను

సొంత పుస్తకం కొననారంభించాను. అలవాటుపడే పాపం యొక్క శక్తిని నేను ఎదుర్కొన్నాను: పాపానికి "అవును" అని మనం చెప్పినంత కాలం, తీర్చబడని దాహంలా అది క్రియ చేస్తుంది. కేవలం ప్రభువైన యేసు మాత్రమే పాపంనుండి మనలను స్వతంత్రులుగా చేసి, తిరిగి మన హృదయాలను మెత్తనివిగా చేయగలడు.

రెండవ మెట్టు అంధకారం. దైవికమైన జీవిత విధానాన్ని తిరస్కరించే వారు "అంధకారమైన మనస్సుగలవారై"యుంటారు (4:18). చీకటిలో నేను తొట్రు పడవలసి వచ్చింది. నీకు అలాటి అనుభవం లేదా? చీకటిలో సంచరించేవాడు తనకు హానీ తెచ్చుకునే అవకాశముంటుంది. పాపము దాన్ని మనకు చేస్తుంది. అది జీవితాన్ని చీకటిమయం చేస్తుంది. చీకటిలో మనిషి దారిని కానలేకయుంటాడు. ఉదాహరణకు, కొకెయిన్ యిచ్చే తాత్కాలికమైన "తిక్క"కొరకు డ్రగ్సుకు అలవాటుపడినవాడు తన జీవితానికి హాని చేసుకుంటాడు. కొంచెంసేపు ఉండే మత్తుకొరకు కేవలం అంధకారమైన మనస్సుగలవాడు తన జీవితంలోని సమస్తాన్ని నష్టపరచుకుంటాడు. పాపం తిన్నగా లేక స్పష్టంగా ఆలోచింపకుండ మనలను చేస్తుంది.

మూడవ మెట్టు తీర్పు. పాపము ఒక వ్యక్తిని "దేవునివలన కలుగు జీవములోనుండి వేరు" చేస్తుంది (4:18). పాపం, దేవునితో సంబంధాన్ని తెంచివేస్తుంది. అది ఒక విధమైన తీర్పు – తిన్నగా ఆలోచించే శక్తిని అది పోగొట్టుతుంది. "దేవునితో మాత్రమే కాకుండ వాస్తవంతో కూడా సంబంధం లేకుండ వారు యింతకాలం నిరాకరించారు. వారు యికమీదట తిన్నగా ఆలోచింపలేరు" అని ఒక తర్జుమా అన్నది (4:18; TM). త్రాగుడు, జూదం, రతి రహస్యపు సాహిత్యం, క్రమములేని లైంగిక సంబంధం అనేవి దీని ప్రభావమే.

నాల్గవ మెట్టు ఈ మరణంలో వ్యర్థతననుసరించి నడుచుకొనడం. దైవికమైన జీవిత విధానాన్ని అనుసరించని ప్రజలను గూర్చి పౌలు యిలా అన్నాడు: "వారు సిగ్గులేనివారై యుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి" (4:19). నేను దీన్ని చదివేటప్పుడు, శరీర సంబంధులుగాను, అపవిత్రులుగాను మారడానికి మనలో ప్రతి ఒక్కరియందు దాగిన శక్తి ఉందని నాకు నేనే గుర్తు చేసికొంటాను. మన జీవితాలు అదుపు తప్పేలా ఏదో ఒక దానికొరకు తీరని వాంఛకు మనలో ఎవడును అతీతుడు కాడు.

స్పార్టాన్ దేశపు బాలుడు ఒక నక్కను దొంగిలించి దాని సొంతగానిని ఎదుర్కొన్న కథ ప్రాచీన గ్రీకులకు ఉండేది. తాను చేసిన దానిని దాచడానికి, తన బట్టలలో దానిని ఆ బాలుడు ఉంచాడు. అతడు కదలకుండా నిలబడ్డాడు. భీతిచెందిన ఆ నక్క వానిని తన గోళ్లతో చీల్చినా, యింకా ఏమి చేసినా అతడు జంకకుండా ఉన్నాడు. బాధాకరమైన మరణాన్ని పొందవలసి వచ్చినా, తనది తప్పయినట్టు ఆ బాలుడు ఒప్పుకోలేదు.[2]

పాపము ఆ పని చేస్తుంది. వారి "జీవిత విధానం" నిజంగా మరణ మార్గమని అంగీకరించే దానికంటెను అన్ని రకాలైన బాధలను సహించేలా వారిని అది వలలో పడవేస్తుంది.

## నూతన వస్త్రాలు

మరణంవైపు నడిచేలా పాపం మనలను చేస్తుంది గాని, మన నడక యొక్క దిశను ప్రభువైన యేసు మార్చగలడు. పాప జీవితానికి సంబంధించి "మీరు క్రీస్తును ఆలాగున నేర్చుకున్నవారు కారు" అని పౌలు అంటాడు (4:20). ఆయనను ఎరగడం మన జీవితాల్లో మార్పుకు పిలుపునిస్తుంది.

క్రీస్తులో ఉండడాన్ని బడికి వెళ్లడంతో పోల్చవచ్చు. క్రీస్తునందు మనం పాఠశాలకు వెళ్లి, దేనిని తీసివేసి దేన్ని ధరించాలనేది నేర్చుకోగలం. మన జీవితాలకు క్రీస్తే, పాఠ్య నిర్ణయం, ఉపాధ్యాయుడు, క్లాస్ రూమునైయున్నాడు. మనం క్రీస్తును ఎరుగుదుము (4:20). క్రీస్తు తానే మన పాఠ్య నిర్ణయమైయున్నాడు. మనం ఎలా జీవించాలో తెలిసికొనడానికి ఆయనను మనం చదువుతాం. మనం క్రీస్తును గూర్చి విన్నాం. మనకు నాయకుడు కూడా ఉన్నాడు (4:21). అంటే, ఆయన మనకు ఉపదేశకుడైయున్నాడు. ఆయనయందు మనము ఉపదేశింపబడుతున్నాం (4:21). క్రీస్తు మనకు క్లాస్‌రూమ్ అయ్యున్నాడు. మన నైతిక ఆలోచన సరిదిద్దబడడానికి ఆయనయందు దానిని మనం పొందవలసియుంది.

క్రీస్తును వెంబడించడం దుస్తులు మార్చుకొనడానికి పౌలు పోల్చాడు. "కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమగు దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని ..." (4:22). క్రీస్తులో ఉండడం అంటే, పాతవైన మురికి బట్టలను తీసివేసి, వాటిని ఒక సంచిలో మూటకట్టి, వాటిని మరెన్నడు ధరించకుండనట్టు విసిరి దూరంగా పారవేయడమని అర్థం. క్రీస్తునందు మన ప్రాచీన జీవితానికి ఆ పని చేస్తాం.

తరువాత పౌలు, "మీ చిత్త వృత్తియందు నూతనపరచబడినవారై" అని అంటున్నాడు (4:23). "నూతనపరచబడడం" అనే మాటకు – తిరిగి యువకునిగా చేయబడడం, లేత్రాయమును కలిగియుండడం, నిరంతరం యౌవనునిగా చేయబడడం, శాశ్వతంగా పవిత్రం చేయబడడమని అర్థం.

24వ వచనం యింకో అడుగు ముందుకు వేస్తుంది. "నీతియు యథార్థమైన భక్తిగలవారై దేవుని పోలికగా సృజింపబడిన నవీన స్వభావమును ధరించుకొనుడి" అని మనం బోధింపబడ్డాం. మరో విధంగా చెప్పాలంటే, – తన జీవితాన్ని మనం ధరించుకోవాలని ప్రభువు పిలుపునిస్తున్నాడు.

## ముగింపు

క్రీస్తునందు నూతన జీవాన్ని ధరించుకొనడానికి ఏ మెట్లు తీసికొంటే మనకు సహాయపడతాయి?

**నిర్ణయం తీసికో**. అనుదినము నైతికమైనవి కోరుకునేలా పరిస్థితులు ఎదురౌతాయి. నీవు ఏ విధమైన వ్యక్తియై ఉండాలని యింతకు ముందే తీర్మానించుకున్నావో దానిపై ప్రతి క్షణంలో నీవు తీసుకునే నిర్ణయాలు గొప్ప ప్రభావాన్ని కనుపరచుతాయి. క్రీస్తువలె

ఉండడానికి నీవు తీర్మానం చేసికో.

**రోజును సరియైన దిశగా ప్రారంభించు.** అనుదినము దేవునికి ప్రార్థించి ఆరంభించు. కొద్దిసేపు దేవుని వాక్యాన్ని పఠించి ఆ దినపు నడకను మొదలుపెట్టు.

**గీత గీచి దాని వెనుకనే సరిగా నిలిచియుండు.** ఎక్కువ మంది క్రైస్తవులు బలంగా ఉండగోరతారు. అయితే సమస్య ఏమంటే – మనకందరికి బలహీనతలు ఉంటాయి. మన బలహీనతలేవో మనం ఎరిగియుండాలి. వాటినుండి మనలను మనం వేరుచేసికొన డానికి గీత గీచి ఆ గీతకు వెనుక నిలిచియుండు. నీ జీవితంలోని ఏ భాగమందు నిరంతరం పోరాటముంటుంది? ఏ పాపాలను నీవు తిరిగి చేస్తూ ఉంటావు? నీ దృష్టిని ఆకర్షించడానికి సాతాను వేసే "ఎర" ఏమిటి? అక్కడ గీత గీచి దాని వెనుక నిలిచి యుండ నేర్చుకో.

**నీ హృదయాన్ని కాచుకో.** ఇద్దరు యజమానులకు నీవు దాసుడవు కాలేవు. క్రీస్తు నీకు యజమానిగా ఉండాలని నీవు కోరుకుంటే, నీ జీవితంలోనుండి కొన్ని ఉద్దేశాలను, కార్యకలాపాలను నీవు తొలిగించుకోవలసి ఉంటుంది.

**నీ మనస్సును కాచుకో.** నీ మనస్సు వేటిమీద ఉంచుకుంటావో – వాస్తవంగా అవే ఆ యుద్ధం యొక్క ఫలితాన్ని తీర్మానిస్తాయి.

**నీ కండ్లను కాచుకో.** నిప్పుతో ఆట ఆడి కాలకుండా ఉండలేదన్న సంగతి తనకు తెలుసునన్నట్టు ఆదికాండం 39లో యోసేపు చూపాడు. రాజైన దావీదు ఈ విషయాన్ని మరచిపోయాడు. అతడు తన కండ్లను కాచుకోలేకపోయాడు. "చిన్న కన్నులారా జాగ్రత్తగా ఉండండి" అనేది చిన్న పిల్లల పాటలో ఉండే ఒక వరుసకంటె ఎంతో ఎక్కువైనదైయుంది.

**నీ జీవితంలోని ప్రతి భాగాన్ని కాచుకో.** ఏ ఆలోచనయైనా, లేక కార్యమైనా మంచిది కాదని నీవు ఎరిగింది ఆత్మ సంబంధమైన నీ జీవితాన్ని పాడుచేయవచ్చు. "నేను దాన్ని చేపట్టగలను," "అది అంత చెడ్డదేమీ కాదు," లేక "బైబిలు దాన్ని గూర్చి ప్రత్యేకించి చెప్పలేదు" అనే మాటలతో నిన్ను నీవు సమర్థించుకునే ఆలోచనలను విడిచిపెట్టు. బహు అల్పమైన ఆలోచనలనైనా, కార్యాలనైనా జాగ్రత్తగా కాచుకో.

నీవు వాటిని గూర్చి ఆలోచించుకొంటుండగా, ఆత్మ సంబంధమైన నీ వస్త్రధారణ విషయమై దేవుడు లక్ష్యముగలవాడైయున్నాడు. ప్రార్థనాపూర్వకంగా ప్రభువు దగ్గరకు వెళ్లు. నీవు చేయవలసిన ఒప్పుకోలులను, సమర్పణలను చేయుము. క్రీస్తును ధరించుకొనుటకు ఆయన శక్తిని నీకు యిచ్చునట్లు అడుగు.

---

సూచనలు

[1]"Best & Worst Dressed: 1994," *People Weekly* (19 September 1994): 58-117. [2]John MacArthur, Jr., *Ephesians*, The MacArthur New Testament Commentary (Chicago, Ill.: Moody Press, 1986), 170.